# उपनिषदादेशः



Scanned with OKEN Scanner

क - विभागः

# 1. उपनिषदादेशः

## परिचयः

'वेदोऽखिलो धर्ममूलं स्मृतिशीले च तद्विदाम् ।
आचारश्चैव साधूनामात्मनस्तुष्टिरेव च ।।

'धर्ममूलभूते वेदे प्रख्यातं काण्डद्वयमस्ति - 1. कर्मकाण्डः 2. ज्ञानकाण्डश्चेति। तत्र कर्मकाण्डे अभ्युदयसाधनानि ज्योतिष्टोमादीनि बहूनि विधेयकर्माणि प्रपञ्चितानि च । ज्ञानकाण्डे तु निश्श्रेयसनिदानभूताः अनेके मार्गाः निर्दिष्टास्सन्ति ।

अनयोरेव कर्मज्ञानकाण्डयोः यथाक्रमं पूर्वकाण्डम्, उत्तरकाण्डं चेति नामान्तरं विद्यते।

వేద సముదాయమే ధర్మమునకు మూలము. వేదములను అభ్యసించి దానినాచరించువారి యొక్క ఆచారము, సత్పురుషుల యొక్క ప్రవర్తన, ఆత్మసంతృప్తి కూడా ధర్మమునకు మార్గములే.

అన్ని ధర్మములకు మూలమైన వేదమునందు ప్రసిద్ధములైన కర్మకాండము, జ్ఞానకాండము అని రెండు విభాగములున్నవి. కర్మకాండలో అభ్యుదయాన్ని కలిగించే జ్యోతిష్టోమాది కర్మల గురించి వివరింపబడింది. జ్ఞానకాండలో మోక్షసాధనకు ఆవశ్యకమైన అనేక మార్గాలు నిర్దేశింపబడ్డాయి.

ఈ కర్మజ్ఞానకాండలకు వరుసగా పూర్వకాండము, ఉత్తరకాండము అనెడి పేర్లు ఉన్నాయి.

Scanned with OKEN Scanner

ज्ञानकाण्डस्य 'उपनिषद्काण्ड' मित्यपि लोकव्यवहारः।

उपनिषच्छब्दस्य अज्ञाननाशकः आत्मज्ञानप्रदायकश्चग्रन्थ इत्यर्थः। तासामेव 'वेदान्ताः' इति लोकव्यवहारः ।

वेदानामन्ते विद्यमानाः भागाः इति फलितार्थः।

జ్ఞాన కాండాన్ని ఉపనిషత్ కాండం అను లోకంలో వ్యవహరిస్తుంటారు. ఉపనిషత్ శబ్దమునకు అజ్ఞాన నాశకము, ఆత్మజ్ఞాన ప్రదాయక గ్రం అని అర్థము. ఈ ఉపనిషత్తులు 'వేదాంతము'లని పిలుచుచుందురు. అవి వేదముల యొక్క చివరిభాగములు కావున వేదాంతములనబడిన

# उपनिषच्छब्दनिर्वचनम् –

उपनिषच्छब्दः आदौ वाङ्मये एवमुपलभ्यते - तैत्तिरीयोपनिषदि शिक्षावल्याम् –

अथातः संहिताया उपनिषदं व्याख्यास्यामः इति वर्तते – एषा वेदोपनिषद् इति अस्ति । स्मृतिसु, सूत्रेषु, पुराणेषु, काव्यनाटकादिषु च उपनिषच्छब्दः सहस्रशः प्रयक्तो भवति ।

अत्र रहस्यम्, तत्त्वम्, सारः,तात्पर्यम् इत्यादिषु बहुष्वर्थेषु यथाप्रकरणं स्वीक्रियते ।

ఉపనిషత్ శబ్దనిర్వచనము : 'ఉపనిషత్' శబ్దము మొదటగా వాఙ్మయంలో ఇలా లభిస్తున్నది. తైత్తరీయోపనిషత్లోని శిక్షావల్లిలో 'अथातः संहितायां उपनिषदं व्याख्यास्यामः' అనిఉన్నది. ఇప్పుడు వేదము యొక్క ఉపనిషత్తు వ్యాఖ్యానించుదము. స్మృతులలో, సూత్రములలో పురాణములలో, కావ్యనాటకములలో ఈ ఉపనిషత్ శబ్దము వేలకొలదిగా ప్రయోగింపబడింది. దానికి రహస్యము, తత్త్వము, సారము, తాత్పర్యము అనే వివిధములైన అర్థాలు ప్రకరణానుసారంగా చెప్పబడుతున్నాయి.

Scanned with OKEN Scanner

अमरसिंहः 'धर्मे रहस्युपनिषत्' इति ब्रवीति - एवं सर्वे अर्थाः उपनिषीदन्ति अस्यामिति उपनिषद् - इति व्याख्यातम्, एवं वाचस्पत्यकोशे निरूपितम् - उपनिषद् - स्त्री- उपनिषीदति प्राप्नोति - ब्रह्मात्मभावः अनया उप-नि- सद् क्विप् ब्रह्मविद्यायां, तत्प्रतिपादके वेदशिरोभागे वेदान्ते च ।

सद् धातोः विशरणगत्या अवसादनार्थस्य उपनिपूर्वस्य क्विप् प्रत्ययान्तस्य रूपमिदमुपनिषदिति । अज्ञानविनाशिनी ब्रह्मात्मैक्यबोधिनी च विद्या मुख्यया वृत्या भवति ।

ब्रह्मज्ञानं –विषयः ; मोक्षः – प्रयोजनम् ; प्रतिपाद्यप्रतिपादकभावः – सम्बन्धः ; साधनचतुष्टयसम्पन्नः – अधिकारी च इत्यनुबन्धचतुष्टयं भवति ।

అమరసింహుడు 'ధర్మేరహస్యుపనిషత్' అని తెలియజేసాడు. దీనియందు అన్ని అర్థములు వచ్చిచేరును కావున ఇది ఉపనిషత్ అని వ్యాఖ్యానించాడు. వాచస్పత్య కోశమునందు ఉపనిషత్ స్త్రీలింగ శబ్దము. బ్రహ్మాత్మభావము, బ్రహ్మవిద్యయందు, దానిని ప్రతిపాదించే వేదములచివరి భాగమైన వేదాంతమునందు వచ్చిచేరును కావున ఇది ఉపనిషత్ అని తెలియజేయబడింది.

సద్ ధాతువునకు విశరణ (బద్దలగుట) గతి (గమనము) అవసాదన (నాశనము) అను అర్థములలో 'ఉప' ప్రాతిపదికగా ఉంది, క్విప్ ప్రత్యయాంతముగా ఉన్నప్పుడు ఈ ఉపనిషద్ పదమేర్పడును అని వివరింపబడింది. అజ్ఞానమును తొలగించి, బ్రహ్మ యొక్క తత్త్వాన్ని తెలియజేసే విద్యయని భావము. దీనిలో బ్రహ్మజ్ఞానము, విషయం. ప్రయోజనము - మోక్షము, ప్రతిపాదించుట ప్రతిపాదింపబడుటే సంబంధము, సాధన చతుష్టయము కలవాడు, దీనిని పఠించుటకు అర్హుడు.

Scanned with OKEN Scanner

अथ उपनिषदः कतिसंख्याकाः? उपनिषत् संख्याविषये निश्चयः नास्ति । अष्टोत्तरशतासु उपनिषत्सु दशैव अतीव मुख्यतया परिगण्यन्ते वेदान्ताचार्यैः सर्वैरपि । एवम् –

1. ईशावास्योपनिषत् ( ఈశావాస్యోపనిషత్ )
2. केनोपनिषत् ( కేనోపనిషత్ )
3. कठोपनिषत् ( కఠోపనిషత్ )
4. प्रश्नोपनिषत् ( ప్రశ్నోపనిషత్ )
5. मुण्डकोपनिषत् ( ముండకోపనిషత్ )
6. माण्डूक्योपनिषत् ( మాండూక్యోపనిషత్ )
7. तैत्तिरीयोपनिषत् ( తైత్తిరీయోపనిషత్ )
8. ऐतरेयोपनिषत् ( ఐతరేయోపనిషత్ )
9. छान्दोग्योपनिषत् ( ఛాందోగ్యోపనిషత్ )
10. बृहदारण्यकोपनिषत् । इति ( బృహదారణ్యకోపనిషత్ )

अयं विषयः श्लोकरूपेण उक्तः-

" ईशकेनकठप्रश्नमुण्डमाण्डूक्यतित्तिरिः ।
ऐतरेयं च छान्दोग्यं बृहदारण्यमेव च ॥"

Scanned with OKEN Scanner

# उपनिषद्विषयः –

सत्यज्ञानानन्दस्वरूपः परमेश्वरः एक एव परमं तत्त्वम् ।तस्य चिद्विलास एव चाराऽचरं सर्वं जगत् । अ विद्या, प्रकृतिः माया शक्तिः इत्यादि पदैः निरूपित शक्तिरेव जगद्रूपेण विभासते जीवः अविद्यया संसारम् अनुभवति । स्वस्वरूपज्ञानेन संसारबन्धः नश्यति तत्त्वसारममुं मुख्याः उपनिषदः अनेकप्रकारैः विचारयामासुः।

ఉపనిషద్విషయము : సత్యజ్ఞానానంద స్వరూపుడైన పరమేశ్వరుడు ఒక్కడే. అదే నిజమైన జ్ఞానం. ఆయన చిద్విలాసమే చరాచర సృష్టి, అనాద్యవిద్య, ప్రకృతి, మాయాశక్తి మొదలైనపదాలతో నిరూపింపబడిన శక్తే ఈ జగత్తు రూపంలో ప్రకాశిస్తూ ఉన్నది. ఈ జీవుడు అజ్ఞానం వలన ఈ లౌకిక వ్యామోహములలో మునిగిపోవుచున్నాడు. తన గురించి తెలుసుకొనినప్పుడు ఈ సంసారమనే బంధము నుండి విముక్తుడు కాగలడు. ఇదే విషయాన్ని ఉపనిషత్తులన్నీ వివిధప్రకారాలుగా వివరిస్తున్నాయి.

Scanned with OKEN Scanner